***RELEASED FROM***

***CPI(M) State Office***

H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

**విజయవాడ,**

**తేది: 19 మే, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** ఈరోజు వామపక్ష పార్టీలు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం.
– **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం :** **అసెంబ్లీ సమావేశం సందర్భంగా విశాఖ ఉక్కు పరిరక్షణ, కోవిడ్ పరిస్థితులపై రాష్ట్రంలోని 10 వామపక్ష పార్టీల విజ్ఞాపన పత్రం...**

**ఆర్యా!**

రేపు (20 మే) ఆంధ్రప్రదేశ్ శాసనసభా సమావేశం సందర్భంగా ఈ క్రింది అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

**(1)** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ప్రయివేటీకరణ చర్యను మీ ప్రభుత్వం, పార్టీ ఖండించి ఉన్నాయి. కేంద్రం తన చర్యను ఉపసంహరించుకోవాలని కోరుతూ రేపటి అసెంబ్లీ సమావేశంలో తీర్మానం ఆమోదించి కేంద్రానికి నివేదించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**(2)** కరోనా కారణంగా ప్రస్తుతం హెల్త్ ఎమెర్జెన్సీ పరిస్థితి నెలకొని ఉంది. ఈ పరిస్థితి కొనసాగినంత కాలం ప్రయివేటు, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఆరోగ్యశ్రీ క్రింద రోగులను చేర్చుకొని ఉచిత చికిత్సా సౌకర్యం కల్పించుటకు తగు తక్షణ చర్యలు చేపట్టాలి.

**(3)** ఉచిత సార్వజనీన టీకా (వాక్సినేషన్) సౌకర్యం కల్పించి, సత్వర కృషి చేపట్టాలి.

**(4)** స్థానిక సంస్థలను భాగస్వాములు చేసి మండల, పట్టణ, గ్రామ స్థాయిలో ఐసోలేషన్ /క్వారంటైన్ సెంటర్స్ ప్రభుత్వం ప్రారంభించాలి. ఇందుకోసం విద్యా సంస్థలు వగైరా ప్రభుత్వ భవనాల్ని ఐసోలేషన్ కేంద్రాలుగా మార్చి, పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోకి తేవాలి.

**(5)** కరోనా వల్ల ఉపాధి కోల్పోయిన శ్రామిక కుటుంబాలకు ఈ పరిస్థితి కొనసాగినంత కాలం నెలకు రూ.7,500 చొప్పున భృతి చెల్లించాలి. పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు కేరళ తరహాలో ఆహార కిట్లు అందించాలి.

**(6)** కరోనా కాలంలో వివిధ శాఖల ఉద్యోగులు, ఆశాలు, మున్సిపల్, అంగన్‌వాడీలు అదనపు గంటల పనితో పాటు అదనపు రిస్కుతో కూడిన పని చేస్తున్నారు. అందువల్ల కోవిడ్ కాలంలో వీరికి ప్రోత్సాహక భృతి చెల్లించాలని కోరుతున్నాం.

"త్రిప్పి చూడగలరు"

**(7)** అన్ని కోవిడ్ ఆసుపత్రులలోనూ సరిపడేంత ఆక్సిజన్ నిల్వలు ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. రాష్ట్రానికి అవసరమైన ఆక్సిజన్‌ను కేటాయించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలి.

**(8)** తాత్కాలిక కోవిడ్ డ్యూటీలోకి తీసుకున్న వైద్యులు, నర్సుల జీతాలు పెంచాలి. వాళ్ళకు గ్లౌజులు, మాస్కులు, పిపిఈ కిట్స్ ఇవ్వాలి. కోవిడ్ డ్యూటీలో ఉన్న వైద్య సిబ్బంది అందరికీ వెంటనే రక్షణ కిట్లు అందించాలి.

**(9)** కోవిడ్ పరిస్థితులపై మన రాష్ట్రంలో అన్ని పార్టీలు, నిపుణుల సలహాలు తీసుకొనే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి.

**(10)** కరోనా వ్యాధితో మరణించే మృతులకు నష్ట పరిహారం చెల్లించాలని కోరుతున్నాం.

**(11)** ప్రజల్లో ఆందోళన పెరుగుతున్న నేపథ్యంలో వారిలో విశ్వాసం పెంచేందుకు చర్యలు చేపట్టాలి. గ్రామీణ ప్రాంతాలలో అవగాహనా క్యాంపెయిన్ నిర్వహించాలి.

అభివందనములతో...

**(కె.రామకృష్ణ)**
సిపిఐ

**(పెనుమల్లి మధు)**
సిపిఐ(యం)

**(వై.సాంబశివరావు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**(జాస్తి కిషోర్‌బాబు)**
సిపిఐ(యంఎల్)

**(కాటం నాగభూషణం)**
యంసిపిఐ(యు)

**(బి.బంగార్‌రావ్)**
సిపిఐ(యంఎల్) లిబరేషన్

**(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**(బి.ఎస్. అమర్‌నాథ్)**
యస్‌యుసిఐ(సి)

**(పి.వి.సుందరరామరాజు)**
ఫార్వర్డ్‌బ్లాక్

**(జానకి రాములు)**
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ